
ఆలేటి నాగమణి

# లఖిత




బసు యింకా రాలేదు —

రాంబాబు జేబు బరువుగా వుంది. చేతిలో వున్న సంచి బరువుగా వుంది.

మరో చేతిలో వున్న బ్యాగు బరువుగా వుంది

జేబునిండా .... జీతం .. నెల మొత్తం ముప్పయ్ రోజులు కష్టపడ్డ ఫలితం .. ఏడువందల యాభై తొమ్మిది రూపాయల ముప్పయ్ నాలుగు పైసలు....

చేతిలోవున్న సంచినిండా కూరలు .. ఓ వారానికి సరిపడేన్ని ..

మరో చేతిలో తను రోజూ టిఫిన్ బాక్సు. కళ్ళజోడు. పెన్ను. బస్‌పాస్ పెట్టుకునే బ్యాగు కూడా .. చాక్లెట్ల పొట్లంతో, బిస్కెట్ల ప్యాకెట్లుతో బరువుగా వుంది.

వాటితోపాటు.. మనసు ..మెదడు ఆలోచనల్తో, కూడికలతో, తీసివేతలతో నిండుగా. బరువుగా వుంది.

కిరాణకొట్టు వాడికి, యింటి ద్దె. పాలబాకీ చాకలి పద్దు. పిల్లలఫీజు .. చంటిదాని పాలడబ్బా అన్ని ఒక్కొక్కటి గుర్తుకువచ్చి, ఎవరికెంత యివ్వాలో, జీతంలో ఖర్చులు పోగా ఏం మిగులుతాయో

ష్....రాంబాబును ఎవరో గట్టిగా తాకుతూ విసురుగా వెళ్ళిపోవడంతో ఉలిక్కిపడ్డాడు.

బస్సు యింకా రాలేదు

రాంబాబు వాచి చూసుకొన్నాడు. ఐదుంపావు....

ఇవాళ జీతాలు రావడం వల్ల. జీతంతీసుకొని, మూడింటికే యింటికి బయలుదేరాడు. కూరగాయలు. చాకెట్లు ...వగైరాలన్ని కొనుక్కొని. బస్‌స్టాండుకు వచ్చేసరికి నాలుగైపోయింది. వచ్చి గంటకుపైగా అయింది. బస్సు యింకారాలేదు

"త్వరగా వెడితే విజయను సినిమాకి తీసుకువెళ్ళచ్చు." అని అనుకుంటూ, అటూ యిటూ చూస్తున్న రాంబాబు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాడు.

ఆమె ..

సాయంకాలపు నీరెండలో బస్‌స్టాపులో నిలబడి ఆమె తనవంక చూసి నవ్వుతోంది సన్నగా వున్న ఆమె పెదవులు. సగం విడివడి. అప్పుడే విచ్చుకుంటున్న పువ్వుల రెమ్మల్లా ఓహ్ ఆమె చాలా బావుంది. ఏమిటో .. ఆమె నవ్వును. అందాన్ని తాను సరిగా చెప్పలేకపోతున్నాడు కాని ఒక్కటి మాత్రం చెప్పగలడు. ఆమె నవ్వ..

**కున్నాను విజయా, నేను ప్రేమించి పెళ్ళిచేసుకోవాలను. ఆ అవకాశం లెకుండానే, ఆ అవసరం కలగకుండానే మన పెళ్ళయిపోయింది. కనీసం పెళ్ళయాకనైనా నిన్ను ప్రేమించాలనుకుంటున్నాను. నువ్వు...నువ్వు కూడా నన్ను ప్రేమించాలి**

అందంగా .... అహా... అద్భుతంగా వుంది.

బస్ హారన్‌తో ఉలిక్కిపడ్డాడు రాంబాబు ఆమెపైనుండి చూపు మార్చుకొని చూసాడు. అది తాను వెళ్ళే బస్సు కాదు.

ష్.. యింకా ఎప్పుడొస్తుందో బస్సు..

మరో ఐదు నిమిషాలయ్యాకా, తలతిప్పి చూసాడు రాంబాబు. ఆమె తనవంకే చూసోంది తాను చూడగానే నవ్వేసింది.

రాంబాబు గాబరాపడిపోయాడు.

ఆవిడ ఎందుకలా నవ్వుతోంది? తనను చూసేనా? లేక... అనుకుంటూ, చుట్టూ ఓసారి కలయ చూసాడు. కూరగాయల సంచిని క్రింద పెట్టి జేబులోనుండి కర్చీఫ్ తీసి ఓసారి మొహం తుడుచుకొని. అనుకోకుండానే ఆమె వైపుచూసాడు.

ఆమె చూపు తనమీద.

ఆనవ్వు.... పెదవులమీద

తనను చూసేనా? ఎందుకు .... ఎందుకు నవ్వుతోంది .. ఆమె తనను చూసి అలా అందంగా నవ్విందంటే దానిక్కారణం ...

దానిక్కారణం....

ఆవిడకు తనంటే....ఇష్టం లాంటిది ..

ఊహ రాగానే రాంబాబు గుండె ఒక్కక్షణం కొట్టుకోవడం ఆగిపోయింది.

అంటే—అవిడ తనను ప్రేమిస్తోందా?

యస్ అంతే....తననమ్మకాన్ని రుజువు చేసుకోవడానికన్నట్టుగా రాంబాబు మరోసారి ఆమెవంక చూసాడు రాంబాబునే చూసోంధామె—

రాంబాబు నవ్వాడు చిన్నగా.... పలకరింపుగా.

జవాబుగా ...ఆమె నవ్వింది.

అవును... ఆమెకు తానంటే ఇష్టం ... అంటె తనను ప్రేమిస్తోందన్న మాట....

ప్రేమ... ప్రేమించడం..., ప్చ్...

జీవితంలో ఈ మాటకు, ఈ అనుభవానికి చోటు అర్ధంలేకుండానే ... తెలీకుండానే.... తన పెళ్ళయిపోయింది.

ప్చ్.. వెధవజీవితం.... కాలేజిలో నాలుగేళ్ళు అఘోరించనా ఏ ఒక్క అమ్మాయితో పరిచయం చేసుకొని, పెంచుకోలేదు. ఏ అమ్మాయితో స్నేహం చేయలేదు. అలాంటివ్వాడు ఎవ్వర్ని ప్రేమిస్తాడు? కనీసం ప్రేమించైనా పెళ్ళి చేసుకుందామనుకున్నా ....తనకా అవకాశం, అవసరంలేకుండా చేసాడు నాన్న!

తన అదృష్టమో, దురదృష్టమో కాని...చదువు పూర్తి అయినా ఆరు నెలల్లో ఉద్యోగం రావడం, మరో ఆరు నెలలో పెళ్ళి జరగడం....గబగబా జరిగాయి.

విజయను .... తాను ప్రేమించి పెళ్ళిచేసుకోలేదు.

పెద్దవాళ్ళు కుదిర్చారు.

అఫ్‌కోర్స్.... పెళ్ళిచూపులో తన అభిప్రాయం అడిగారు. విజయ అందంతోపాటు తనకు నచ్చింది.

అంతే—మళ్ళీ వందిట్లోకి చూసాడు విజయని....

ప్రేమించడానికి అవకాశం ఏది?

పోని ... పెళ్ళయ్యాక ప్రేమిద్దామనుకుంటె...

అఫీసునుండి యింటికెళ్ళేవరికి.... యింట్లో నాన్నగారు, అన్నయ్య, తమ్ముడు, చెల్లాయి. అప్పుడప్పుడు వచ్చే బంధువులతో, యిల్లెప్పుడూ సందడిగా వుండేది.

రాత్రిళ్ళు .. విజయను దగ్గరకు తీసుకొని ఏదో చెప్పాలనుకునే లోగానే విజయ నిద్రపోయేది.

కాదు కూడదని. కూర్చోబెట్టి ఏదైనా చెబితే కళ్ళు పెద్దవిచేసి చూస్తూ వెక్కిరింతగా నవ్వి—

సినిమాలు బాగా చూస్తారా ఏమిటీ? అచ్చం సినిమాల్లో మాట్లాడినట్టుగా మాట్లాడుతారు అనేది.

అదికాదు .... విజయా .... నేను ప్రేమించి పెళ్ళిచేసుకోవాలనుకున్నాను ఆ అవకాశం లేకుండానే, ఆ అవసరం కలగకుండానే మన పెళ్ళయిపోయింది. కనీసం పెళ్ళయాకనైనా నిన్ను ప్రేమించాలనుకుంటున్నాను. నువ్వు .... నువ్వు కూడా నన్ను ప్రేమించాలి?

భర్త మాటలకు విజయ కళ్ళ నీళ్ళు నింపుకుంటూ—

అయితే నేను మిమ్మల్ని ప్రేమగా చూసుకోవడంలేదాయిప్పుడు? ఎందుకలా అభాండాలు వేస్తారు? అంటూ వెక్కివెక్కి ఏడ్చేస్తూ ముక్కంతా ఎర్రబారేలా, తీదేస్తూ బాధపడిపోయేది.

ఆ క్షణంలో విజయను ఎలా ఓదార్చాలో, అసలువిషయాన్ని విజయ అర్ధం చేసుకునేలా ఎలా చెప్పాలో తెలీక, తాను చెప్పేది విజయ మరోలాఅర్ధంచేసుకోవడంతో చిరాకుపడిపోయి. విసుక్కుంటూ, అటుపక్క తిరిగి పడుకోవడమో, విజయను కసురుకోవడమో జరిగేది.

రానురాను, విజయలో మార్పు వచ్చేసింది. తన విసుగు, చిరాకు గమనించి, తానేంచెప్పినా మౌనంగా వింటూ కూర్చునేది. ఒక్కోసారి నిద్రవచ్చినా అపుకుంటూ, జోగుతూ తన మాటలు వినే విజయమీద జాలివేసేది. ఒక్కోసారి కోపం వచ్చేది

నా మాటలు వింటుంటే — నీకు నిద్రెలా వస్తోంది విజయా? అసలు నేను చెప్పే కబుర్లేమైనా అర్ధమవుతున్నాయా? అని అడిగితే తనవంక జాలిగా చూస్తూ నవ్వేసేది.

మూడు సంవత్సరాలు తిరిగేసరికి ఇద్దరు పిల్లలు....వాళ్ళ అవసరాలు సంసారం, బాధ్యత, ఖర్చులు ... తన అలోచనలను మరో దారి పట్టించాయి.

ఇప్పుడు—

విజయతో ప్రేమకబుర్లు చెప్పాలంటే అసలుగుర్తుకురావు. ఎప్పుడు చంటిదాని పాలడబ్బా. యింట్లోకి కూరగాయలు, నెల చివరివారంలో నిండుకునే వెచ్చాలు, యింటి అద్దె. పాలబాకి .... కిరసనాయిలు కోసం, క్యూలో నిలబడే విషయం... ఒహ్.. ఒక్కటేమిటో....ఎన్నో అవసరాలు. ఇబ్బందుల రూపంలో ఆలోచనలను పెంచుతుంటే విజయతో ప్రేమగా ఓ నాలుగు మాటలు మాట్లాడి తీరిగ్గా ఓ పావుగంట గడపడానికి టైమ్ వుండదు. ఏ ఆదివారంనాడో ఆ క్షణం వచ్చినా, చంటిదో, పెద్దాడో విజయ వొళ్ళో, తన భుజాలమీద నిద్రపోతూనో, ఆడుతూనో వుంటారు. అప్పుడు తనను తను తాకడానికికూడా అవకాశం యివ్వదు విజయ

అబ్బా .. వాడు చూస్తున్నాడండీ ....మీరువెళ్ళాకా వాడుఏమిటేమిటో అడుగుతాడు. వాడి ప్రశ్నలకు జవాబు చెప్పలేను నేను అంటుంది విజయ.

అంతే—

జీవితం యాంత్రికంగా సాగిపోతోంది.

సరదాగా ఏ సినిమాకో వెళ్ళినా, ఆ మూడుగంటల కాలంలో సినిమాలోని ప్రణయ దృశ్యాలు మనసును, శరీరాన్ని కదిలించినా విజయ చూపు మాట తనను అల్లంత దూరంలో అపుతాయి.

“ఛ....ఎవరైనా చూసే ఏమనుకుంటారు?” అంటూ మందలించే విజయమీద కోపం....తప్ప మరేం ప్రదర్శించలేక మౌనం వహించేవాడు.

ప్చ్.... ఏమిటో... జీవితంలో థ్రిల్ అనేదేలేదు. విసురుగా తల విదిలిస్తూ ఆలోచన్లోనుండి వాస్తవానికి వచ్చిన రాంబాబు, తాను ఎక్కాల్సిన బస్సు, అల్లంత దూరంలో నుండి రావడం గమనించి. ఆలోచనలకు ఫుల్‌స్టాప్ పెట్టాడు.

బస్సు ఎక్కి కూర్చున్నాకా ఆమె గురించి చూసాడు.

కన్పించలేదు.

“ప్చ్” నిట్టూర్చాడు.

“టికెట్” కండక్టర్ రావడంతో టికెట్‌తీసుకుంటూ ఉలిక్కిపడుతూ చూసాడు. ఆమె-

ఆమె-

తన ప్రక్కనే నిలబడివుంది.

కండక్టరు ఆమెనుదాటుకొని వెళ్ళిపోవడంతోనో, మరెందుచేతనోకాని ఆవిడ యింకా సముందుకు జరిగింది

సెంటువాసన ...మత్తుగావస్తోంది ఆమె దగ్గర్నుండి.

# నమ్మలేని నమ్మకాలు

## చందమామ

ప్రతి దేశంలోనూ చందమామకొక ప్రత్యేకస్థానం వుంది. అమెరికాలో చంద్రుణ్ణి ఎవరూ వేలితో చూపరాదని, అలాగ పొరపాటున 9 సార్లు కానీ చేస్తే వారికి నరకం తప్పదని భావిస్తారు.


ఇప్పటికీ బ్రిటన్‌లో కొత్త చంద్రుడిని చూసినవారు (అమావాస్య మరునాటి నుండీ కనపడే చంద్రుడు) వెంటనే జేబులోని ఏదో ఒక నాణాన్ని తీసుకొని చూసుకుంటారు. అలా చేసిన పక్షంలో వారికి డబ్బుకు కొరత వుండదని భావిస్తారు. ఒకవేళ ఆ సమయానికి జేబులో డబ్బు లేకపోతే చాలా అపశకునంగా భావిస్తారు ఇండియాలో చాలా మంది కొత్త చంద్రుడిని చూసినవారు, ఒక నూలుపోగును చూపించి కొత్త బట్టలు ప్రసాదించమని కోరుకుంటారు

ఆస్ట్రేలియాలో చిన్నపిల్లలకు కోరింత దగ్గు వసే పౌర్ణమినాడు, ఆ బిడ్డయొక్క తల్లి, బిడ్డను మైదానంలోనికి తీసుకువెళ్ళి చంద్రుడిని చూస్తూ ఒకపాట పాడుతుంది దానివలన జబ్బు వెంటనే నయమవుతుందని నమ్ముతారు.

ఐర్లండులో, శనివారం నాడు కానీ పూర్ణచంద్రుడు వస్తే (పౌర్ణమి) ఆ రోజు చాలా దుర్దినంగా భావిస్తారు. ఆరోజు ఎంత ముఖ్యకార్యమున్నా చేయడానికి సాహసించరు ఆ వేళ ఆదివారం అయితే ఆ దేశంలో ఒక ప్రముఖ వ్యక్తి మరణిస్తారని విస్తారు

జర్మనీలో కొత్తగా పెళ్ళయిన జంటవేళ, ఆ రాత్రి పడుకునే ముందు, మైదానంలోనికి తీసుకెళ్ళి చందమామ వెలుగులో ఒకరి నీడలు ఒకరిని చూసుకోమంటారు. దాని వలన వారి దాంపత్యం అన్యోన్యంగా ఉంటుందని భావిస్తారు

ఇండియాలో హిందువులు వినాయక చవితినాడు చంద్రుణ్ణి చూడకూడదని అలా చూసినపక్షంలో.




వారిపై లేని నిందలు పడగలవని భయపడతారు

—బి. వి. జయా పట్టాభిరాం*

అబ్బా— ఎంత బావుందో... అనుకున్నాడు రాంబాబు.

బస్సు కదిలింది.

ఓ చేత్తో పైనవున్న రాడ్‌ను పట్టుకొని నిలబడి, బస్సు కదలికలకు ఊగుతున్న ఆవిడను చూస్తుంటే, రాంబాబు గుండె కొట్టుకోవడంలో వేగం పెంచింది.

"సరాసరి రెండు నిముషాలకొకసారైనా తనవంక చూస్తోందామె" అన్న విషయాన్ని దొంగ చూపులు చూస్తూ గుర్తించాడు రాంబాబు

ఆవిడ చూపుతో రాంబాబుచూపు కలిసిన రెండుక్షణాలు ఇద్దరిచూపు ముడివడి చిరునవ్వులతో విడివడిపోతున్నాయి

సందేహంలేదు .... ఆవిడకు తానంటే ఇష్టం ఏర్పడింది అంటే— అంటే—ఆవిడ తనను

మరి తను ..

తన గుండె అలా కొట్టుకోవడం ఏదో ఆశ . ఉద్విగ్నత మనసను. శరీరాన్ని ఊపుతోందంటే తను కూడా ఆమెను ఇష్టపడుతున్నాడన్న మాట.

రెండు నిముషాలపాటు రాంబాబు విజయను. పిల్లలను, ఇంటిని, సంసారాన్ని, చివరకి అది బస్సన్న విషయాన్ని మరిచిపోయాడు

రాం! ఐ లవ్ యూ! ముద్దుముద్దుగా అంటూ తనను పెనవేసుకుంటోందామె.

నిజంగానా!... ఆశ్చర్యంగా అడిగాడు

ఊఁ

యింకా.... మురిసిపోతూ అడిగాడు తన తలను ఆమె ఒళ్ళోపెట్టుకుని ఆమె మొహంలోకి చూస్తూ.

ఆవిడ తన జుట్టులోకి వేళ్ళుపోనిచ్చి సవరిస్తూ. ఏదో గుంగునగా సిగ్గుపడుతూ చెబుతోంది. అలా చెప్తున్నప్పుడు ఆమె బుగలోకెంపులు మెరిసాయి పెదవులు సన్నగా వణుకుతున్నాయ్ కళ్ళు బరువుగా అరమూతలు పడుతూ అందంగా

చార్మినార్ చౌరస్తా కండక్టరు అరుపుకు ఉలిక్కి పడ్డాడు రాంబాబు

తాను చిక్కడపల్లిలో దిగాలి యిప్పుడే లేచి అందర్ని తప్పించుకుంటు . మెట్ల దగరికి వెళ్ళేసరికి చిక్కడపల్లి వస్తుందనుకుంటూ లేచి నిలబడ్డాడు రాంబాబు.

ఆమె జడి... రిచ్చింది

బరువుగా నిటూరుస్తూ ముందుకు కదిలాడు రాంబాబు అతని వెనుకే ఆమె అతని వీపుకు ఆమె తాకుతూ .

ఓహో అయితే ఈవిడ చిక్కడపల్లిలో దిగుతుందన్నమాట. ఎక్కడుంటుందో ... ఆలోచిస్తున్న రాంబాబు చిక్కడపల్లి రావడంతో దిగిపోయాడు

బస్సు కదిలింది. ఆవిడ దిగలేదు.

బస్సు లోకి చూసాడు ఆమె... నిలబడివుంది మోహం కన్పించడం లేదు

"ఛ్" అనుకుంటూ యింటిదారి పట్టాడు రాంబాబు.

ఈ వెధవ సంశయాలు లేకుంటే ఆవిడ ఎక్కడదిగేదో తనూ అక్కడే దిగి ఆవిడ వెనకే వెళ్ళి ...కనీసం పరిచయం అయినా చేసుకునేవాడు. ఛ్ఛ వెధవ జీవితం ... థ్రిల్ లేదు

యింట్లోకి వెళ్ళగానే విజయకు సంచులు అందించి. కుర్చీలో కూర్చున్నాడు కాఫీ తీసుకువచ్చిన విజయకు జీతం ఇచ్చేయాలని జేబులో చేయిపెట్టిన రాంబాబు చెయి కరెంట్ షాకు తగిలినట్టుగా బిగుసుకుపోయింది. మనిషి కుప్పలా కూలిపోయాడుకుర్చీలో విజయ గాభరా పడిపోతూ ఏమిటో అడుగుతోంది. కుతూహలంగా వుంది. రాంబాబు కళ్ళకు ఆమె నవ్వు... సెంటు వాసన ... థ్రిల్

*